మళ్లీ అధికారం బీజేపీదే


ఓటేయాలని వృద్ధురాలిని అభ్యర్థిస్తున్న కిషన్‌రెడ్డి

సికింద్రాబాద్ అభ్యర్థి కిషన్‌రెడ్డి

అడ్డగుట్ట: దేశవ్యాప్తంగా మోదీ అందించిన సుపరిపాలనతోనే కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి రానుందని ఆ పార్టీ సికింద్రాబాద్ అభ్యర్థి కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం లాలాగూడలోని రైల్వే వర్క్‌షాప్, అడ్డగుట్ట డివిజన్‌లోని ఏ–సెక్షన్, శాస్త్రినగర్, వెంకట్‌నగర్, సాయినగర్ ప్రాంతాల్లో కిషన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంపీగా సికింద్రాబాద్ ప్రజల గౌరవాన్ని తాను కాపాడానని, పేద ప్రజలకు అండగా నిలిచానన్నారు. మోదీ పదేళ్ల పాలన ఎలా సాగిందో అందరం చూశామన్నారు. భద్రతా, విదేశీ విధానం, ఆర్థిక విధానంలో, సంక్షేమ పథకాలు ఇలా అన్నింటిలోనూ మోదీ సమర్థవంతంగా పాలన కొనసాగించారని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ చెప్పేవి అన్నీ మోసపూరిత మాటలేనని బీఆర్‌ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి కూడా ప్రజా సమస్యలను పట్టించుకోలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత మాటలతో అధికారంలోకి వచ్చి ప్రజలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సికింద్రాబాద్‌ను అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తోన్న తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో మాజీ మేయర్ బండా కార్తీకరెడ్డి, మేకల సారంగపాణి, బండపల్లి సతీష్, హంసరాజు, ఉదయ్ యాదవ్, శివాజీ, రాజేష్, విజయ్ పాల్గొన్నారు.

బీజేపీకి మద్దతుగా ఎమ్మార్పీఎస్ ప్రచారం


ప్రచారం చేస్తున్న ఎమ్మార్పీఎస్, బీజేపీ నాయకులు

రసూల్‌పురా: మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి వంశతిలక్‌కు మద్దతుగా ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అంబేడ్కర్‌నగర్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం అంబేడ్కర్‌నగర్, గాంధీనగర్, మడ్‌ఫోర్ట్ డబుల్‌బెడ్రూమ్ ఇళ్ల సముదాయం బస్తీల్లో ఇంటింటికి వెళ్లి బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీకిషన్ మాదిగ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ప్రధాని నరేంద్ర మోదీ కమిటీ వేశారని త్వరలో ఎస్సీ వర్గీకరణ జరగనున్న నేపథ్యంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మాదిగలందరూ బీజేపీ వైపే ఉండి ఆ పార్టీకి మద్దతుగా తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో అజిత్ కళ్యాణ్, రొట్టేల సునీల్ మాదిగ, భాగ్యలక్ష్మి, అరుణ్, ప్రవీణ్, శ్రీకాంత్, రమేష్, నీరజ్, అనురాధ, వినోద, వనిత, సబిత పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం..

సనత్‌నగర్: సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి కిషన్‌రెడ్డికి మద్దతుగా మంగళవారం బీజేపీ ఓబీసీ మోర్చా సనత్‌నగర్ అసెంబ్లీ కన్వీనర్, బూత్ నెంబర్ 210 కో–ఆర్డినేటర్ కన్నూరి చంద్రకుమార్ ఆధ్వర్యంలో గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. బీజేపీ మేనిఫెస్టో, కేంద్రంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రచారంలో అమర్నాథ్, యుగేందర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు వికాస్ మంచ్ మద్దతు

కంటోన్మెంట్: కంటోన్మెంట్ వికాస్ మంచ్ (సీవీఎం) కంటోన్మెంట్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. వికాస్ మంచ్ వ్యవస్థాపక అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గద్దం ఏబెల్, సంకి రవీందర్ సహా కీలక సభ్యులంతా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేశ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ మేరకు మారేడుపల్లిలో కంటోన్మెంట్ వికాస్ మంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి శ్రీగణేశ్‌తో పాటు కంటోన్మెంట్ కాంగ్రెస్ ఎన్నికల ఇన్‌చార్జి రఘునాథ్ యాదవ్ హాజరయ్యారు. కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్‌ఎంసీలో విలీనప్రక్రియ త్వరలోనే పూర్తి చేయనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ప్రకటించడాన్ని శ్రీగణేశ్ వారికి వివరించారు. ఏబెల్, సంకి రవీందర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీగా ఉన్నప్పటి నుంచి తాము విలీనంపై ఆయన మద్దతు కోరుతూ వచ్చామన్నారు. విలీనం అవశ్యకత బాగా తెలిసిన ఆయన ఆధ్వర్యంలో విలీనం కల సాకారం కానుండటం సంతోషంగా ఉందన్నారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా శ్రీగణేశ్, మల్కాజిగిరి ఎంపీగా సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో అంబాల శ్రీనివాస్, దామోదర్, జే. శివకుమార్, రాజు, శివ, శ్రీనివాస్, గిరి పాల్గొన్నారు.


శ్రీగణేశ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వికాస్ మంచ్ సభ్యులు

కేజేఆర్‌ను కలిసిన శ్రీగణేశ్..

కంటోన్మెంట్: కంటోన్మెంట్‌లో కాంగ్రెస్‌కు పూర్వవైభవం రావడం ఖాయమని ఆల్ ఇండియా కాంగ్రెస్ సేవాదల్ కోశాధికారి, మాజీ ఎమ్మెల్సీ కనుకుల జనార్దన్ రెడ్డి (కేజేఆర్) అన్నారు. కంటోన్మెంట్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్. శ్రీగణేశ్ మంగళవారం జనార్దన్ రెడ్డిని కలిశారు. విలీనానికి సిద్ధమంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రకటనను ప్రజల్లోకి తీసుకెళ్తే కాంగ్రెస్‌కు ఆదరణ పెరుగుతుందని జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో యుగంధర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు


అభ్యర్థులకు సూచనలు ఇస్తున్న ఎన్నికల అధికారులు

కంటోన్మెంట్: ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని కంటోన్మెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి మధుకర్ నాయక్ అన్నారు. మంగళవారం కంటోన్మెంట్ అసెంబ్లీ ఉప ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేశారు. కేంద్ర ఎన్నికల పరిశీలకురాలు ప్రియాంక శుక్లా, ఐఏఎస్, ఎక్స్‌పెండీచర్ అబ్జర్వర్ అమిత్ శుక్లా, ఐఆర్‌ఎస్, పోలీసు అబ్జర్వర్ డాక్టర్ రామేశ్వర్ సింగ్‌ల సమక్షంలో అభ్యర్థులకు ఎన్నికల నిబంధనల పట్ల అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించి అభ్యర్థులు సువిధ పోర్టల్ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవచ్చన్నారు. అభ్యర్థులతో పాటు వారి ప్రతినిధులు సైతం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. కోడ్ ఉల్లంఘనలకు సంబంధించి 'సీ– విజిల్' ద్వారా ప్రజల నుంచి ఎప్పటికప్పుడు ఫిర్యాదులు స్వీకరించి తక్షణ చర్యలు చేపడతామన్నారు.

బరిలో మిగిలింది వీరే..

కాంగ్రెస్ నుంచి శ్రీగణేశ్, బీఆర్‌ఎస్ నివేదిత, బీజేపీ వంశ తిలక్, బహుజన్ ముక్తి పార్టీ నుంచి రాజేందర్, ధర్మ సమాజ్ నర్సింగ్ రావు, తెలంగాణ రిపబ్లికన్ యాదీశ్వర్ నక్క, ఇండిపెండెంట్‌లుగా జీడిమడ్ల రాజ్ కుమార్, జైరామ్, శంకర్, దండే రత్నం, బండారు నాగరాజు, సంజీవులు, దూడ మహిపాల్, డి. కృష్ణవేణి, ఎం. రాజహంస రాజేశ్ బరిలో ఉన్నారు.

అభివృద్ధిని చూసి ఓటెయ్యండి


బౌద్ధనగర్‌లో ప్రచారం చేస్తున్న కంది శైలజ


కిట్టీపార్టీలో పాల్గొన్న కార్పొరేటర్ హేమ

అడ్డగుట్ట: బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పదేళ్లలో సికింద్రాబాద్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలని కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి కోరారు. సికింద్రాబాద్ బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కు మద్దతుగా మంగళవారం నార్త్‌లాలాగూడ, శాంతినగర్, శేషాపహాడ్, ఇంద్రనగర్ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఏళ్ల తరబడి జరగని అభివృద్ధి బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే జరిగిందన్నారు. నియోజకవర్గంలో ప్రధాన సమస్యలైనటువంటి వాటిని పరిష్కరించిన ఘనత బీఆర్‌ఎస్ అభ్యర్థి పద్మారావుగౌడ్‌కే దక్కిందన్నారు. ప్రచారంలో నాయకులు లింగాని శ్రీనివాస్, శ్రీనివాస్‌గౌడ్, అమర్, రాజు, ప్రవీణ్, నర్సింగ్, విజయ, నరేష్, గౌస్ పాల్గొన్నారు.

బౌద్ధనగర్‌లో..

బౌద్ధనగర్: కార్పొరేటర్ కంది శైలజ ఆధ్వర్యంలో బౌద్ధనగర్‌లో పద్మారావుకు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరించడంలో ముందుండే వ్యక్తి పద్మారావు అని అలాంటి వ్యక్తిని గెలిపించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు రాజేష్, మానస, సునీత, గీత తదితరులు పాల్గొన్నారు.

కిట్టీపార్టీలోనూ ఎన్నికల ప్రచారం

సికింద్రాబాద్: సీతాఫల్‌మండి డివిజన్ నామాలగుండులోని ఎస్‌పీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో మంగళవారం ఆర్యవైశ్య సంఘం మహిళల కిట్టీపార్టీ జరిగింది. మహిళల కిట్టీపార్టీకి కార్పొరేటర్ సామల హేమ హాజరై ఎన్నికల ప్రచారం చేశారు. మహిళలంతా బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి టీ.పద్మారావుగౌడ్‌కు ఓటేసి గెలించాలని అభ్యర్థించారు. అనంతరం ఇందిరానగర్‌లో ఇంటింటి పాదయాత్ర చేస్తూ బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపాలని ఓటర్లను కోరారు.


సబాసుల్తానా 9.3 దుర్గాభవానీ(9.2) అఖిల (9.0) మహేశ్వరి 9.0 పల్లవి(8.8) అక్షయ(8.5) చరణ్ (8.0)

పదింతల ఆనందం

- టెన్త్ ఫలితాల్లో సత్తా చాటిన సర్కారు విద్యార్థులు
- హర్షం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు


అక్షిత 10.10 రమ్య 9.8 తేజ్‌దీప్ చారీ (9.8) హిమబిందు 9.5

సనత్‌నగర్/అమీర్‌పేట: పదో తరగతి ఫలితాల్లో సర్కార్ బడుల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. సనత్‌నగర్ నియోజకవర్గంలో అమీర్‌పేట ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని అక్షిత 10జీపీఏ సాధించింది. అలాగే సనత్‌నగర్ ఎస్‌ఆర్‌టీకాలనీలోని ప్రభుత్వ రౌండ్‌టేబుల్ స్కూల్ విద్యార్థిని సబాసుల్తానా 9.3, మహేశ్వరి 9.0 జీపీఏ సాధించింది. బన్సీలాల్‌పేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో చదివిన దుర్గాభావానీ 9.2, కళాసీగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన రాంచరణ్‌కు 9.0 జీపీఏ సాధించారు. సికింద్రాబాద్ జోన్ పరిధి కిందికి వచ్చే ఒక్క నల్లగుట్ట న్యూ గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్ (50 శాతం ఉత్తీర్ణత) మినహాయించి అన్ని పాఠశాలల్లో 70 శాతానికి పైగా ఉత్తీర్ణత సాధించారు. ఈ మండలంలో అత్యధికంగా నల్లగుట్ట ఓల్డ్ గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్, కింగ్స్‌వే పాఠశాలల్లో 89 రెజిమెంటల్‌బజార్ గవర్నమెంట్ గర్ల్స్ హైస్కూల్‌లో 88 శాతం ఉత్తీర్ణతను సాధించారు.

అడ్డగుట్టలో..

అడ్డగుట్ట: అడ్డగుట్ట ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 71 శాతం ఉత్తీర్ణత సాధించారు. 80 మంది పరీక్ష రాయగా, అందులో 55 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇంగ్లిష్ మీడియంలో 70 మంది విద్యార్థుల్లో 50 మంది, తెలుగు మీడియంలో 10 మందికి 5 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు మదన మోహన్ తెలిపారు. తేజ్‌దీప్ చారీ జీపీఏ 9.8, అఖిల జీపీఏ 9.0, రత్నశ్రీ జీపీఏ 9.0 సాధించారు.

లాలాపేటలో

లాలాపేట: లాలాపేటలోని ప్రభుత్వ బాలికల పాఠశాల(మార్కెట్ స్కూల్) నుంచి తెలుగు, ఇంగ్లిషు మీడియం 34 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 29 మంది పాసైనట్లు హెచ్‌ఎం ప్రతాప్‌రెడ్డి తెలిపారు. ఇందులో 8.8 గ్రేడ్ తో వి. లహరి అనే విద్యార్థిని స్కూల్ టాపర్‌గా నిలిచింది. లాలాపేటలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల(గడి స్కూల్)లో తెలుగు, ఇంగ్లిష్ మీడియం నుంచి 36 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 27 మంది పాసైనట్లు ఇన్‌చార్జి యాకయ్య తెలిపారు. 8.3 గ్రేడ్ సాధించి జయశ్రీ స్కూల్ టాపర్‌గా నిలిచిందన్నారు.

బన్సీలాల్‌పేట్ డివిజన్‌లో..

బన్సీలాల్‌పేట్: బన్సీలాల్‌పేట్ డివిజన్ న్యూబోయిగూడలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల, బన్సీలాల్‌పేట్ బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆదయ్య నగర్ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు సత్తా చాటారు. ఈ పాఠశాలల్లో 75 నుంచి 87 శాతం వరకు ఫలితాలు వచ్చాయి. మార్కెట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మిశ్రమ ఫలితాలు వచ్చాయి. న్యూబోయిగూడలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నుంచి 45 మంది పరీక్షలు రాయగా 39 మంది ఉత్తీర్ణత సాధించారు. జె. పల్లవి(8.8), జి అక్షయ(8.5), కె. చరణ్(8.0) గ్రేడ్‌తో టాపర్స్‌గా నిలిచారు. బన్సీలాల్‌పేట్ బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి 33 మంది పరీక్ష రాయగా 27 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇందులో కె. దుర్గాభవానీ జీపీఏ 9.2తో ప్రతిభ కనబర్చింది. ఆదయ్య మెమోరియల్ ఉన్నత ప్రభుత్వ పాఠశాల నుంచి 13మంది పరీక్ష రాయగా 10 మంది పాసయ్యారు.

మారేడుపల్లి జోన్ పరిధిలో

రసూల్‌పురా: మారేడుపల్లి జోన్ పరిధిలోని 14 ప్రభుత్వ పాఠశాల పరిధిలో 81 శాతం ఫలితాలు వచ్చాయి. మొత్తం 681 మంది విద్యార్థులకు 552 మంది ఉత్తీర్ణులయ్యారు. 94 శాతం ఉత్తీర్ణతతో జీజీహెచ్‌ఎస్ పాఠశాల మొదటిస్థానంలో ఉండగా ద్వితీయ స్థానంలో పికెట్ జీజీహెచ్‌ఎస్ 92 శాతం, జీజీహెచ్‌ఎస్ వెస్ట్ మారేడుపల్లి పాఠశాల 90 శాతం ఫలితం సాధించి తృతీయ స్థానంలో నిలిచింది.

- మారేడుపల్లి జోన్ పరిధిలోని మడ్‌ఫోర్ట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన కొండా రమ్య 9.8 శాతంతో టాపర్‌గా నిలిచింది. ఈమె తండ్రి చంద్రయ్య గౌడ్ గన్‌రాక్ కాలనీలో తోటమాలిగా పనిచేస్తున్నాడు. ఇదే పాఠశాలకు చెందిన శివరాత్రి హిమబిందు 9.5 సాధించింది. మడ్‌ఫోర్ట్ హట్స్‌లో ఉండే హిమబిందు తండ్రి అశోక్, తల్లి లక్ష్మి రోజువారి కూలీలు, ఇదే పాఠశాలకు చెందిన నితిన్, శరణ్య 9.3 ర్యాంకులు సాధించారు.

కళ్లు కనిపించకున్నా..
కళ్లు చెదిరే ర్యాంక్



రసూల్‌పురా: మడ్‌ఫోర్ట్ ప్రభుత్వ పాఠశాల్లో చదువుతున్న అంధ విద్యార్థి గంట సాయి దీక్షిత్ 8.6జీపీఏ సాధించి అబ్బుర పరిచాడు. తల్లిదండ్రులు చిన్నతనంలోనే కోల్పోయిన దీక్షిత్‌ను కార్ఖానలో నివాసముండే నానమ్మ చదివిస్తోంది. తరగతిలో తోటి విద్యార్థులతో నోట్స్ రాసే విషయంలో పోటీ పడలేకపోయినా ఒకసారి పాఠ్యాంశం విని గుర్తుంచుకుని ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో చదువు కొనసాగించాడు. పరీక్షల్లో స్ర్కైబ్ సహకారంతో పరీక్షలకు హాజరై తనను ఆదరించిన ఉపాధ్యాయులందరికి ధన్యవాదాలు తెలిపాడు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌లో రాణించాలని సాయి దీక్షిత్ కోరుకుంటున్నట్లు సాక్షికి చెప్పారు.

'కాంగ్రెస్ విజయం ఖాయం'



బన్సీలాల్‌పేట్: సికింద్రాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ఆ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. మోండా మార్కెట్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి. నాగేందర్(రాజప్ప) అధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి దానం నాగేందర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పాలన పట్ల ప్రజలు ఎంతో సంతృప్తిగా ఉన్నారని ప్రజలకిచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గ్యారంటీల పేరిట అనేక పథకాలను అమలు చేస్తోందన్నార. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలను చిత్తుగా ఓడించాలని కోరారు.ప్రచారంలో డా.రవీందర్ గౌడ్, షేక్ గౌస్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

మే 1న ఎస్పీ కాలేజీ డే

పద్మారావునగర్: సికింద్రాబాద్ పద్మారావునగర్‌లోని సుప్రసిద్ధమైన సర్దార్ పటేల్ కాలేజీ డే వేడుకలు మే 1న నిర్వహిస్తున్నట్లు కళాశాల పాలక మండలి చైర్మన్ బి. సురేందర్‌రెడ్డి వెల్లడించారు. కాలేజీలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాలేజీ డే వేడుకలను ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఎగ్జిబిషన్ సొసైటీ, ఉస్మానియా గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ సంయుక్త అధ్వర్యంలో 1970లో ఈ కళాశాల ప్రారంభమైయిందన్నారు. మే 1 ఉదయం 11గంటలకు నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో కాలేజీ డే ఉత్సవాలను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, ఉస్మానియా పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ టీవీ గోపాలచారి, కళాశాల పాలక మండలి అధ్యక్షులు డాక్టర్ రాజేందర్ హాజరవుతున్నారన్నారు.

నేడు బీఆర్‌ఎస్ ప్రచారం

బన్సీలాల్‌పేట్: సనత్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం మోండా మార్కెట్ డివిజన్‌లో నేడు బీఆర్‌ఎస్ అభ్యర్థి టి. పద్మారావు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఉదయం 8.30లకు పాలికాబజార్ సాయిబాబా దేవాలయం నుంచి స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసితో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.

కేసీఆర్‌కు దమ్ముంటే యూనివర్సిటీకి వచ్చి మాట్లాడాలి

సాక్షి,సిటీబ్యూరో: మాజీ సీఎం కేసీఆర్‌కు దమ్ముంటే ఉస్మానియా యూనివర్సిటీకి వచ్చి మాట్లాడాలని కాంగ్రెస్ నేత డాక్టర్ లోకేష్ యాదవ్ అన్నారు. కేసీఆర్ ఓయూపై అసత్య ప్రచారాలు చేశారంటూ ఆరోపిస్తూ మంగళవారం ఓయూ ఆర్ట్స్ కాలేజ్ ముందు కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆయన మాట్లాడుతూ.. సీఎంగా ఉన్నప్పుడు ఓయూ గురించి మాట్లాడని కేసీఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారని తెలంగాణలో విద్యా వ్యవస్థని సర్వనాశనం చేసింది కేసీఆర్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

బాలికతో అసభ్యకర ప్రవర్తన

వ్యక్తికి ఏడాది జైలు

సనత్‌నగర్: బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఓ వ్యక్తికి జైలు శిక్ష విధించిన ఘటన బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ రామయ్య వివరాల ప్రకారం.. బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో నివసించే ఓ వ్యక్తి తన ఇంటి నిర్మాణ పనుల్లో భాగంగా 2021, అక్టోబర్ 10న గ్రౌండ్ ఫ్లోర్ నుంచి పై అంతస్తులోకి ఇసుకను మోసేందుకు బాలంరాయికి చెందిన నిరంజన్ యాదవ్ (30) అనే తెలిసిన కూలికి పిలిపి పని అప్పగించి ఇతర సామగ్రి కోసం బయటకు వెళ్లాడు. మధ్యాహ్నం సమయంలో అక్కడే ఆడుకుంటున్న యజమాని చిన్న కుమార్తె వద్దకు వచ్చిన నిరంజన్ ఆమె పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. సాయంత్రం తిరిగి వచ్చిన తండ్రికి ఆ బాలిక జరిగిన విషయాన్ని చెప్పడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు కోర్టులో హాజరుపర్చగా మంగళవారం నాంపల్లి 12వ అడిషనల్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి అనిత నిందితుడికి ఏడాది జైలుశిక్షతో పాటు రూ. రెండు వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

రాగిడి గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

సనత్‌నగర్: బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని చూసి మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరిశ్రీహరి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం బేగంపేట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో లక్ష్మారెడ్డికి మద్దతుగా స్థానిక నాయకులతో కలిసి మంగళవారం ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత 60 ఏళ్లలో జరగని అభివృద్ధి బీఆర్‌ఎస్ పాలనలో జరిగిందన్నారు. నిరంతరం ప్రజల కోసం తపించే రాగిడి లక్ష్మారెడ్డి గెలిపించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీహరి, నరేష్, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారంలో కార్పొరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి

దోపిడీకి పాల్పడిన వ్యక్తి రిమాండ్


వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ జగన్

లాలాపేట: ఓ వృద్ధురాలిపై దాడి చేసి ఆ మె చెవులకున్న బంగారు రింగ్‌లను దో చుకెళ్లిన దుండగుడిని ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ జగన్, ఇన్‌స్పెక్టర్ రాజేందర్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. నార్త్‌లాలాగూడ ఇందిరానగర్‌కు చెందిన శాంతమ్మ(65), ఈ నెల 27న లాలాపేటలోని కల్లు దుకాణానికి వెళ్లింది. తాగిన మైకంలో లాలాపేట నుంచి తార్నాక, ఓయూ వైపు నడుచుకుంటూ వెళ్తోంది. ఈ క్రమంలో మాణికేశ్వర్‌నగర్‌కు చెందిన ఒర్సు గిరి(38) మత్తులో ఒంటరిగా వెళ్తున్న శాంతమ్మను గమనించి ఆమెతో మాటలు కలిపాడు. తనకు కట్టెలు కావాలి ఎక్కడుంటాయని శాంతమ్మ గిరిని అడుగగా మాణికేశ్వర్‌నగర్ నుంచి అడిగ్‌మెంట్ వెళ్లే మార్గంలో ఉంటాయని అక్కడికి తీసుకెళ్లి ఆమె చెవులకు ఉన్న బంగారు రింగులు, మాటీలను బలవంతంగా లాక్కొని వెళ్లాడు. వృద్ధురాలి చెవులకు గాయమై రక్తం కారడంతో రోడ్డుపై స్పృహతప్పి పడిపోయింది. స్థానికులు గమనించి 108 అంబులెన్స్ ద్వారా గాంధీ హాస్పిటల్‌కు తరలించారు. శాంతమ్మ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన ఓయూ పోలీసులు సీసీ ఫుటేజిల ఆధారంగా నిందితుడు గిరిని అరెస్టు చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించారు.

మద్యం మత్తులో వీరంగం

ముగ్గురికి జైలు


శివ, శంకర్, సాయికృష్ణ

చిలకలగూడ: మద్యంమత్తులో వీరంగం సృష్టించిన ముగ్గురు యువకులకు జైలుశిక్ష విధించారు. చిలకలగూడ సీఐ అనుదీప్, ఎస్‌ఐ బాలరాజు వివరాల ప్రకారం.. చిలకలగూడ అన్నానగర్‌కు చెందిన శివ (28), శంకర్ (27) సాయికృష్ణ (26) ఈ నెల 29న రాత్రి పూటుగా మద్యం తాగి బస్తీలో హల్‌చల్ చేస్తు ప్రజాజీవనానికి ఆటంకం కలిగించారు. స్థానికుల ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వారిపై ఈ–పెట్టీ కేసులు నమోదు చేసి మంగళవారం సికింద్రాబాద్ 15వ స్పెషల్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చగా ముగ్గురికి రెండ్రోజుల రోజుల చొప్పున జైలుశిక్ష విధిస్తూ న్యాయమూర్తి రవిశంకర్ తీర్పునిచ్చారు.

టీఎస్‌ఏ విద్యార్థి సంఘం ఆవిర్భావం

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూలో తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ (టీఎస్‌ఏ) విద్యార్థి సంఘం ఆవిర్భవించింది . మంగళవారం ఆర్ట్స్ కాలేజీ ఎదుట టీఎస్‌ఏ జెండాను జస్టిస్ చంద్రయ్య ఆవిష్కరించారు. అనంతరం న్యూసెమినార్ హాల్లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఎస్‌ఎం శ్రీకాంత్, జస్టిస్ చంద్రకుమార్, శ్రీకాంతచారి తల్లి కాసోజు శంకరమ్మ, రాజారాంయాదవ్ పాల్గొని మాట్లాడారు. విద్యా రంగ సమస్యతో పాటు సామాజిక న్యాయం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మురళి, రంజిత్ వర్మ, సిద్దు, లక్ష్మణ్ పాల్గొన్నారు.


జెండాను ఆవిష్కరించిన జస్టిస్ చంద్రయ్య

దానం విజయం ఖాయం



సనత్‌నగర్: బేగంపేటకు చెందిన సీనియర్ నేత విశాల్ సూదం సికింద్రాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి దానం నాగేందర్‌తో క లిసి మంగళవారం రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని కలిశారు. విశాల్ సూదం మాట్లాడుతూ.. దానం నాగేందర్ భారీ మెజార్టీతో గెలు పొందడం ఖాయమని ఆయన నిరంత రం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం తపించే నాయకుడని, అందుకే ఏ ఎన్నికల్లోనైనా ప్రజలు ఆదరిస్తూ వస్తున్నారన్నారు.